
# కాంగ్రెస్ వస్తేక రెంట్ కష్టాలు తప్పవు

◆ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకుల



బిజినేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



ఎదిరేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లి, నవంబర్ 21 : మండలంలో గ్రామాలు, తండాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తెలంగాణలో మళ్లీ కష్టాలు మొదలవుతాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ 60 ఏండ్లలో తెలంగాణ అభివృద్ధి జరగలేదన్నారు. దేశంలోని ఎంతో అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కాబట్టి మూడోసారి కారుగుర్తుకు ఓటు వేసి మర్రి జనార్దన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

**బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం**

తిమ్మాజిపేట, నవంబర్ 21 : మండలంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారాన్ని ఉధృతం చేశారు. మండలంలో మంగళవారం పలు గ్రామాల్లో నాయకులు ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు సీఎం కేసీఆర్ అమలుచేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలతో పాటు నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి చేసిన కార్యక్రమాలు వివరిస్తూ బీఆర్ఎస్‌ను మరోసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మూడోసారి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మర్రికి ఆశీర్వదించి, రాష్ట్రంలో కేసీఆర్ సీఎం చేయాలన్నారు. ఈ సారి అధికారంలోకి వస్తే అమలు చేసే కార్యక్రమాలు తెలియజేశారు. రైతు బంధు, ఆసరాపింఛన్ల పెంపు, పేదలకు ఉచిత బీమా, రూ.400 సిలిండర్, మహిళలకు ఆర్థికభరోసా తదితర పథకాలను తెలియజేశారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్షదీపార్చన

బిజినపల్లి, నవంబర్ 21 : మండలంలోని పాలెం గ్రామంలో అలివేలుమంగ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం శివాలయం వద్ద సోమవారం రాత్రి కార్తీకదీపోత్సవం నిర్వహించారు. కార్తీకం సందర్భంగా శివుడికి ఇష్టమైన సోమవారం రోజు ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని అర్చకుల వేదమంత్రాలతో నిర్వహించారు. కాగా మహిళలు పెద్దఎత్తున ఆలయానికి చేరుకొని దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా వక్తలు, అర్చకులు కార్తీకమాసం భక్తులకు వివరించారు. ఈ మాసంలో దీపాలు వెలిగించడం వల్ల అనుకున్న పనులు జరగడమే కాకుండా అదృష్టం వరిస్తుందని వివరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శేఖర్‌రెడ్డి, ఈవో రంగారావు, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ లావణ్య నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు భక్తులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖోలో విద్యార్థి ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబర్ 21 : రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు నవంబర్ 9వ తేదిన నారాయణపేటలో నిర్వహించిన సబ్ జూనియర్ ఖోఖో పోటీల్లో జిల్లా కేంద్రం మోడల్‌స్కూల్‌లో చదువుతున్న మణితేజ ఆరోతరగతి విద్యార్థి అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు 15,16,17 తేదీల్లో మెదక్ జిల్లాలోని తుప్రాన్ పట్టణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. వీరు రాష్ట్రస్థాయి ఐదోస్థానంలో నిలిచింది. ఎంపికైన విద్యార్థిని ప్రిన్సిపాల్ మురళి, వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్ అభినందించారు.

# మౌలిక వసతులు పక్కాగా ఉండాలి




పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

■ **కలెక్టర్ ఉదయ్‌కుమార్**

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబర్ 21 : జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ కేం ద్రాల్లో సౌకర్యాలు, ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ మం గళవారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 111 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 103,106 కేంద్రాలను పరిశీలించారు. ఓటర్లు కేంద్రాలకు వెళ్లడం వసతులపై అధికారులను అ డిగి తెలుసుకున్నారు. విద్యుత్ ర్యాం పులు, మరుగుదొడ్లు తప్పనిసరిగ్గా ఉం డేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది ముందు రోజు ఉండేందుకు కావల్సిన ఏర్పాట్లు జరగాలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓ టరు స్లిప్‌లను వందశాతం పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్ఐ అబేద్‌అలీ, అధికారులు ఖాజామైనొద్దీన్, బీఎల్‌వోలు తదితరులు ఉన్నారు.

# వైభవంగా సాయి సామూహిక వ్రతాలు



సామూహిక వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబర్ 21 : సత్యసాయిబాబా 98వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని షి రిడి సాయి ఆలయంలో మంగళవా రం సామూహిక సత్యసాయి వ్రతాలు నిర్వహించారు. సత్యసాయి సేవా స మితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని సమితి కన్వీనర్ వి శ్వప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కల్యాణా ర్థం కార్తీకమాసం సందర్భంగా సా మూహిక వ్రతాలు నిర్వహిస్తున్నామన్నారు. పాల్గొన్న భక్తుల కుటుంబాల్లో సుఖ సంతోషాలు ఉంటాయన్నారు. బుధవారం రోజు రథోత్సవం ఊరేగింపును ప్రధాన వీధుల్లో ఊరేగింపు ఉంటుందన్నారు. గురువారం షిరిడిసాయి మందిరంలో ప్రభుత్వ దవాఖానలో అన్నప్రసాద పంపిణీ ఉందన్నారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు రాజశేఖరశర్మ, ఈశ్వరయ్య, కృ ష్ణయ్య, నర్సింహరాజు, సువర్ణ, సా యిగీత, సునంద, శారద, రంగారా వు పాల్గొన్నారు.

# ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

● **డీపీవో కృష్ణ వెల్లడి**

తెలకపల్లి, నవంబర్ 21 : ఓటుహక్కును అందరు సద్వినియోగం చేసుకోవాలని డీపీవో కృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని సీఎల్ఆర్ విద్యాసంస్థలో మంగళవారం ఏర్పాటు చేసిన ఓటు హక్కు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఓటు ప్రాధాన్యతను అందరికి తెలియజేయాలన్నారు. ఓటు వ్యక్తి భవిష్యత్తును కాకుండా ఈ దేశ భవిష్యత్తును పరిరక్షిస్తుందని తెలిపారు. అద్భుతమైన అవకాశం ఓటు హక్కు అని తెలిపారు. ఓటును నమ్ముకోవాలి కాని అమ్ముకోకూడదనే విషయాన్ని ఇతరులకు తెలియజెప్పాలని కోరారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ప్రిన్సిపాల్ ప్రకాశ్‌రెడ్డి, సందీప్‌కుమార్, ఈవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




ఓటుహక్కుపై వివరిస్తున్న డీపీవో కృష్ణ

**తిమ్మాజిపేటలో పెరిగిన ఓటర్లు**

తిమ్మాజిపేట, నవంబర్ 21 : మండలంలో అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటర్ల జాబితా సిద్ధమైంది. మండలంలో మొత్తం 26 జీపీలలో 38 పోలికేంద్రాల్లో ఓటర్లు పెరిగారు. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే దాదాపు 2500 పైగా ఓటర్లు పెరిగారు. గత ఎన్నికల్లో మండలంలో మొత్తం 29,806 ఓ టర్లు ఉండగా, ఈ సారి అధికంగా 32616కు చేరింది దీంతో మొత్తం 2810 ఓటర్లు పెరిగారు. పురుషులతో పోలిస్తే మహిళలే అధికంగా ఉ న్నారు. గత ఎన్నికల్లో 73 మంది మహిళ లు అధికంగా ఉండగా, ఈ సారి అది 173కు చేరింది. మహిళలు 16,394 మంది ఉండగా, పురుషులు 16,221 మంది ఉన్నారు. ఈ సారి యువఓటర్లు ఎక్కువగా తమ పేర్లు నమోదు చేసుకున్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794